క్లుప్తంగా

లగ్జరీ డిజైన్ ఫెస్టివల్ ప్రారంభం



లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇంటీరియర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్‌లు, డిజైనర్లు, ఆర్కిటెక్‌లు, ప్రాపర్టీ యజమానులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పింకి రెడ్డి, క్రెడాయి, జాతీయ సెక్రటరీ జి.రాంరెడ్డి, ఆర్కిటెక్ పాన్నిఆస్కార్, అలేఖ్య హోమ్స్ శ్రీనాథ కర్ర పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలు



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. నరకాసుర వధను విద్యార్థుల కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, డైరెక్టర్లు భవాని, భార్గవి, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, సుబ్బలక్ష్మీ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, నాయకులు

మాదాపూర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులతో శుక్రవారం అయ్యప్ప సొసైటీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. 9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

మియాపూర్: దీప్తీశ్రీనగర్ కాలనీలో నియోజకవర్గ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వడ్డెరుల సంఘం సభ్యులు పల్లపు యాదయ్య, తిరుపతి, మల్లేష్, జెరిపేటి ఈశ్వర్, రామకృష్ణలు హాజరై శేరిలింగంపల్లి నియోజకవర్గ వడ్డెరుల సంఘం జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ కమిటీ చైర్మన్‌గా పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్‌గా ఎం.మల్లేష్, జెరిపాటి ఈశ్వర్ ,కన్వీనర్‌గా తిరుపతి,సలహాదారులుగా రామకృష్ణ, యాదయ్య, కో కన్వీనర్లుగా రవికుమార్, మంజుల చందు, తిరుపతి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తనిష్క్ కాకతీయ ఆభరణాల ప్రదర్శన

మాదాపూర్: రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి ప్రేరణతో డిజైన్‌లను రూపొందించినట్టు టైటాన్ కంపెనీ లిమిటెడ్ జువెలరీ డివిజన్ సీఈఓ అజయ్ చావ్లా పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో శుక్రవారం తనిష్క్ కాకతీయ పేరిట ఆభరణాలను ఆవిష్కరించారు. ఇందులో కీర్తిముఖ, వేయి స్తంభాల గుడి, గంట, గజ తదితర డిజైన్స్‌ను ఆవిష్కరించారు. పలువురు మోడల్స్ 10 రకాల డిజైన్‌లను ధరించి ర్యాంప్‌పై క్యాట్‌వాక్ చేశారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు

- డబ్బు, వస్తువులు పంపిణీ చేస్తే ఏడాది జైలు.. తీసుకున్నా నేరమే
- తనిఖీల కోసం 12 ప్రత్యేక బృందాలు
- పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి





గచ్చిబౌలి: రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైందని రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తాజాగా ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం ఓటర్ల సంఖ్య 6,98,133, పురుష ఓటర్లు 3,70,301, మహిళ ఓటర్లు 3,27,636, ఇతరులు 142 మంది ఓటర్లు ఉన్నారని 'సాక్షి' ఇంటర్వ్యూలో వెల్లడించారు. 197 లోకేషన్లలో 622 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా జరిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డబ్బులు, వస్తువులను పంపిణీ చేసిన వారిపై, తీసుకున్న వారిపై కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నవంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 30న ఓటింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

ప్రశ్న: కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన క్రమంలో ఏర్పాట్లు ఎలా సాగుతున్నాయి?

ఆర్‌ఓ: రాష్ట్రంలోనే ఎక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా శేరిలింగంపల్లి గుర్తింపు పొందింది.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ప్రవర్తనా నియమావళి)ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం.ఎన్నికల ప్రక్రియపై 150 మంది సిబ్బంది పని చేస్తున్నారు.

ప్ర: ఎన్ని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు?

జ. 12 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. 6 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, 6 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. ప్రతి టీమ్‌లో ఒక మెజిస్ట్రేట్, ముగ్గురు పోలీసు సిబ్బంది, ఒక వీడియో గ్రాఫర్ ఉంటారు. ప్రత్యేక బృందాలను జీపీఎస్‌తో అనుసంధానం చేస్తాం. రోజు ఒకే ప్రాంతంలో కాకుండా అవసరమైన చోట విధులు నిర్వహిస్తారు.

ప్ర: ప్రత్యేక బృందాల పని ?

జ: స్పెషల్ టీమ్స్ 24 గంటలు పని చేస్తాయి. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తరలించే నగదు, వస్తువులు, మద్యంపై నిఘా ఉంచుతాయి. బాధ్యులైన వారిపై సంబంధిత పీఎస్‌లలో కేసు నమోదు చేస్తారు.

ప్ర: నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జ: నగదు, వస్తువులు, మద్యం పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే ఐపీసీ171(బి) ప్రకారం సంవత్సరం జైలు, జరిమానా విధిస్తారు. ఓటర్లను బెదిరించిన వారిపై 171(సి) ప్రకారం సంవత్సరం జైలు, జరిమానా ఉంటుంది. డబ్బులు, వస్తువులు తీసుకున్న వారు శిక్షార్హులే.

ప్ర: రాజకీయ పార్టీలపై ఎలాంటి నిఘా ఉంటుంది?

జ: రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిరంతర నిఘా ఉంటుంది. సభలు, సమావేశాలలో పెట్టే ఖర్చును ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తుంది.

ప్ర : సభలు, సమావేశాలకు అనుమతి తీసుకోవాలా..?

జ: ఆయా రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్ల కోసం రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. 24 గంటల ముందే సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకుంటే అనుమతిస్తారు. అనుమతి లేకుండా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా చర్యలు తప్పవు.

ప్ర : ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారా?

జ: ఎన్నికల నిబంధనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నాం. డబ్బు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఓటర్లు ప్రలోభాలకు తలొగ్గవద్దని కరపత్రాలు పంపిణీ చేయనున్నాం. అంతే కాకుండా పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా అవగాహన కల్పిస్తాం. పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలి.

మోడీ అడుగుజాడల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం

జంగ్ 2023 తెలంగాణ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్



శ్రీరామ్‌నగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్ఫూర్తితో, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవికుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గడపగడపకూ బీజేపీ రవన్న ప్రజాయాత్ర కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ బీ బ్లాక్‌లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ప్రజల ఆశీస్సులతో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు .కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లేష్, అనిల్‌కుమార్‌యాదవ్, చంద్రశేఖర్‌యాదవ్, రమేష్, శ్రీశైలం, అనంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మయ్య, ఆంజనేయులు, రాజు, శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ భవనాలను జోనల్ కమిషనర్, రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డితో కలిసి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల, లక్ష్మీవిహార్ ఫేజ్–1 కాలనీ, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడల్లో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌ల భవనాల్లో వసతులను పరిశీలించారు. తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డికి సూచించారు.

కొత్త ఓటర్లు లక్ష..

పటాన్‌చెరులో భారీగా పెరిగిన ఓటర్లు

పటాన్‌చెరు: పటాన్‌చెరులో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తర్వాత లక్ష కొత్త ఓటర్లు తేలారు. 2018 సాధారణ ఎన్నికలకు ఉన్న ఓటర్ల కంటే లక్షకు పైగా కొత్త ఓటర్లు వచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తర్వాత పటాన్‌చెరు పరిధిలో మొత్తం 3,82,417 ఓటర్లు ఉన్నారు. హైటెక్ సిటీకి సమీపంలో ఉండటం, ఔటర్ రింగ్‌రోడ్డు సౌకర్యం కారణంగా పటాన్‌చెరు ప్రాంతంలో వందల సంఖ్యలో కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. గ్రామీణ వాతావరణం కనిపించడం లేదు. ఏ గ్రామానికి వెళ్ళినా గేటెడ్ కమ్యూనిటీలు కనిపిస్తాయి. ఎప్పటి నుంచో పారిశ్రామిక అభివృద్ధి జరగడంతో పాటు, తాజాగా 450 ఎకరాల విస్తీర్ణంలో సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్క్ కూడా ఏర్పడింది.రెండు వైద్య కళాశాలలు, పేరుగాంచిన విద్యా సంస్థలు ఈ ప్రాంతంలో నెలకొన్నాయి. రియల్ ఎస్టేట్ రంగం పెరిగింది. జార్ఖండ్, బిహార్, ఒరిస్సా రాష్ట్రాల వలస కూలీలు ఈ ప్రాంతాల్లో వచ్చి స్థిరపడ్డారు.

ఓటర్ల వివరాలు
మొత్తం ఓటర్లు 3,82,417
పురుషులు..1,97,120
స్త్రీలు..1,85,221
ఇతరులు...76
యువకులు...10,694

అద్దెలు తక్కువ

శేరిలింగంపల్లి, చందానగర్‌తో పోల్చితే పటాన్‌చెరు నియోజక వర్గం పరిధిలో ఇళ్ళ అద్దెలు తక్కువగా ఉన్నాయి. బీరంగూడలోని కొన్ని కాలనీల నుంచి హైదరాబాద్‌లోని పలు పెద్ద ఆసుపత్రుల్లో పని చేసేందుకు వెళ్తున్నారు.ఈ ప్రాంతంలో రియల్ రంగం అనూహ్యంగా పెరిగింది. పలువురు ఇక్కడ ఇళ్లు కొనుగోలు చేశారు. అలాగే ఇంద్రేశం పరిసర ప్రాంతాలలో కూడ ఇళ్ల అద్దెలు తక్కువగా ఉన్నాయి. చందానగర్‌లో అపార్ట్‌మెంట్స్ అద్దెలతో పోల్చితే ఈ ప్రాంతంలో ఇండిపెండెంట్ హౌస్ రెంట్ తక్కువ.

వృద్ధులు 0.73 శాతం

18ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు 10,694 మంది ఉన్నారు. పటాన్‌చెరు పరిధిలో మొత్తం 3,82,417 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 51.55 శాతం ఉన్నారు.మహిళ ఓటర్లు 48.43 శాతం మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్‌లు 0.73శాతం ఉన్నారు .80 ఏళ్లకు పైగా ఉన్నవారు 2,782 మంది ఉన్నారు. 20–29 వయస్సు ఉన్న ఓటర్లు 20 శాతం మంది ఉన్నారు. 30 నుంచి 39 వయస్సు గల ఓటర్లు 30 శాతం మంది ఉన్నారు. దాదాపు సగం కంటే ఎక్కువ ఓటర్లు యువకులే. పటాన్‌చెరులో 2018లో.. 2,73,254 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు 1,09,163 మంది కొత్తగా ఓటర్ జాబితాలో చేరారు.

నూతన ఆవిష్కరణలు ఎంతో కీలకం

కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచారశాఖ అదనపు డైరెక్టర్, సైంటిస్ట్ డా.సంతోష్ కె పాండే



సమావేశంలో సైంటిస్ట్ డా. సంతోష్ కె పాండే, వీసీ ఐనుల్ హసన్ తదితరులు

రాయదుర్గం: నూతన ఆవిష్కరణలు కీలకమని, మానవ మెదడుకు పరిమితి లేదని కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచారశాఖ అదనపు డైరెక్టర్, సైంటిస్ట్ డాక్టర్ సంతోష్ కె పాండే పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని మనూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్డ్స్ కంప్యూటింగ్ నిర్వహించిన 'ఈ–గవర్నెన్స్ స్టాండర్డ్స్ అండ్ గైడ్‌లైన్స్'పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రచురణలు, పేటెంట్ల కోసం తప్పనిసరిగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా విద్యార్థులు, ఫ్యాకల్టీని ప్రోత్సహించాలని సూచించారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్స్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. వీసీ ఐనుల్ హసన్ మాట్లాడుతూ సీఎస్ అండ్ ఐటీ విభాగం అభివృద్ధికి కేంద్రం నుంచి మద్దతు ఇవ్వాలని కోరారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన



మాదాపూర్: చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని శిల్పారామం ప్రత్యేక అధికారి జి.కిషన్‌రావు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆలిండియా శారీమేళ, బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆయన అధికారులతో కలసి ప్రారంభించారు. పోచంపల్లి, మంగళగిరి, గద్వాల్, గొల్లభామ, మైసూర్ సిల్క్, ధర్మవరం, కలంకారి, కాశ్మీరి సిల్క్, పెయింటింగ్ చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా వర్ణ ఆర్ట్స్ అకాడమీ గురువు స్మితామాధవ్ , భార్గవి శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన సందర్శకులను అలరించింది .కళాకారులు ఆద్య, అద్వైత, అక్షిత, మీనాక్షి, పూర్వి, రిషిత, శ్రీలాస్య, శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక, ఆతిథ్యరంగంలో అవకాశాలు మెండు

'నిథమ్' డైరెక్టర్ డా.చిన్నంరెడ్డి



రాయదుర్గం: పర్యాటక, ఆతిథ్య రంగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని 'నిథమ్' డైరెక్టర్ డాక్టర్ ఎస్ చిన్నంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) ప్రాంగణంలో 'నేచర్ పాజిటివ్ టూరిజమ్–ఏ జర్నీ టు ఎక్స్‌పీరియన్స్ ది 5 ఎలిమెంట్స్ ఆఫ్ నేచర్ యాన్ ఇనీషియేటివ్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక, ఆతిథ్యరంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. పోర్ట్ బ్లెయిర్ అండమాన్‌లోని సాగర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమాచారి మాట్లాడుతూ పర్యాటక రంగంలో వస్తున్న మార్పులు, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారిని ఘనంగా సత్కరించారు. నిథమ్ ఎంబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ నీరజ్‌గోయల్, ఇతర ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి దసరా ఉత్సవాలు, దాండియా నైట్స్

- గచ్చిబౌలిలోని ఫ్లిప్‌సైడ్ అడ్వెంచర్ పార్కులో పదిరోజుల హంగామా



పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు

రాయదుర్గం: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 24వ తేదీ వరకు దసరా ఉత్సవాలు, దాండియా నైట్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గచ్చిబౌలిలోని ఫ్లిప్‌సైడ్ అడ్వెంచర్ పార్కులో పది రోజుల హంగామా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు గచ్చిబౌలిలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక మెడల్స్ ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్కు, ఏ1 కాస్టింగ్ హౌజ్‌తో కలిసి సెలబ్రిటీ దాండియా నైట్స్–7వ సీజన్ కార్యక్రమాన్ని ప్రకటించారు. దసరా పండుగ విశిష్టతపై పదిరోజుల వేడుకలు, డీజే సంగీతం, నృత్యాలు, విభిన్న రుచుల ఆహారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సినీనటి సెజల్ మాండవియా, హైదరాబాద్ మెడల్స్ వ్యవస్థాపకుడు వంశీ పల్లె, నటి నవీన, ఏ1 కాస్టింగ్ హౌజ్ వ్యవస్థాపకుడు మధు, డీజే బ్లాక్ డీజే డైంటీ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని వావిలాల గ్రామ ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో పద్మశాలీ సంఘం సభ్యులు భారీగా బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగు ప్రాధాన్యతను కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'మనూ'లో స్టాఫ్ టోర్నీ–2023

రాయదుర్గం: మనూ విశ్వవిద్యాలయంలో శుక్రవారం 'స్టాఫ్ టోర్న మెంట్–2023 సందడిగా ప్రారంభమైంది. పోటీలను వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు క్రీడోత్సవాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. నవంబర్ 1 వరకు సాగే ఈ టోర్నమెంట్‌లో పెద్ద సంఖ్యలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పోటీ పడుతున్నారు. కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్, కెనరా బ్యాంక్ డీజీఎం సునీల్ కుమార్, యూనివర్శిటీ గేమ్స్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రొ.మహ్మద్ అబ్దుల్ అజీమ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ మహ్మద్ యూసుఫ్‌ఖాన్, డిప్యూటీ డైరెక్టర్ డీపీఈ డాక్టర్ ఏ కలీముల్లా, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరికి టికెట్ వచ్చినా గెలిపించాలి

- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశావహులతో పెద్దమ్మ గుడిలో ప్రమాణం



బంజారాహిల్స్: శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు వినూత్నంగా పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహులతో దేవాలయంలో ప్రమాణం చేయించారు. ఎవరికైనా బీజేపీ టికెట్ రాని పక్షంలో పార్టీ మారకుండా, పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయకుండా ఉంటామని వారంతా శుక్రవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ప్రమాణం చేశారు. తాము పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. టికెట్ వచ్చిన అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. ప్రమాణం చేసిన వారిలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు డాక్టర్ కొరదల నరేష్, గజ్జల యోగానంద్, రవికుమార్ యాదవ్, మువ్వ సత్యనారాయణ, ప్రభాకర్ యాదవ్, రవీందర్రావు, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు తదితరులు ఉన్నారు.

నకిలీ విదేశీ మద్యం పట్టివేత

- 5 లక్షలు విలువ చేసే 52 విదేశీ మద్యం బాటిళ్ళు, 55 ఖాళీ సీసాలు స్వాధీనం
- ముగ్గురు అరెస్ట్, రిమాండ్



నిందితులతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తదితరులు

హఫీజ్‌పేట్ : విదేశీ మద్యం పేరిట కల్తీ సరుకును విక్రయిస్తున్న ముగ్గురిని ఎక్సైజ్ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.సత్యనారాయణ తెలిపిన ప్రకారం..ఒరిస్సాకు చెందిన సంజయ్ సాహూ (33), మలయ పాత్రో (31), సంగ్రాం భరల్ (34) ఐదు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి యూసుఫ్‌గూడలో నివాసముంటున్నారు. ఈవెంట్‌లలో బార్ అటెండర్‌లుగా పని చేస్తూ అక్కడ తాగి పడేసిన విదేశీ మద్యం ఖాళీ సీసాలు తీసుకువెళ్ళి తక్కువ ధరకు దొరికే మద్యంను నింపి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్ వద్ద అక్రమంగా నకిలీ విదేశీ మద్యం అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అతనిని విచారించగా మరిన్ని బాటిళ్ళు తన ఇంట్లో ఉన్నాయని తెలిపాడన్నారు. ఇంటికి వెళ్ళి తనిఖీలు చేయగా 20 బ్రాండ్‌లకు చెందిన 52 మద్యం బాటిళ్ళతో పాటు, మరో 55 వివిధ రకాల విదేశీ మద్యం బ్రాండ్‌లకు చెందిన ఖాళీ బాటిళ్లతో పాటు కవర్లు, లేబుళ్ళను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. వైన్‌షాపుల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, డీటీఎఫ్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా హెచ్‌సీయూ స్నాతకోత్సవం

- 1,745 మందికి పట్టాలు
- 166 మందికి గోల్డ్ మెడల్స్.. ఐదుగురు ఫ్యాకల్టీ ప్రతినిధులకు చాన్స్‌లర్స్ అవార్డుల ప్రదానం



సర్టిఫికెట్ అందజేస్తున్న గవర్నర్ తమిళిసై, పక్కన వీసీ ప్రొఫెసర్ బీజేరావు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం అట్టహాసంగా సాగింది. గచ్చిబౌలి శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన స్నాతకోత్సవంలో యూనివర్సిటీ చాన్స్‌లర్ జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు సమక్షంలో యూజీసీ చైర్మన్, విద్యావేత్త జగదీష్‌కుమార్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసైసౌందర్‌రాజన్ చేతులమీదుగా విద్యార్థులకు పలు రకాల పతకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు, చాన్స్‌లర్, వైస్‌చాన్స్‌లర్, ముఖ్యఅతిథి అంతా ఖాదీ, చేనేత సాంప్రదాయ దుస్తులు ధరించారు.

- స్నాతకోత్సవంలో మొత్తం 1,745 మందికి డిగ్రీలను ప్రదానం చేశారు.
- 295 మందికి పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు.
- 166 మంది విద్యార్థులకు వివిధ రకాల గోల్డ్ మెడల్స్ ముఖ్యఅతిథి యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్, గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, చాన్స్‌లర్ ఎల్ నర్సింహ్మారెడ్డి, వీసీ ప్రొఫెసర్ బీజే రావు చేతుల మీదుగా ప్రదానం చేశారు.

చాన్స్‌లర్ అవార్డు గ్రహీతలు వీరే.....

- హెచ్‌సీయూలో పరిశోధనలు, బోధనలో ప్రత్యేక ప్రతిభ చాటిన యువఅధ్యాపకులకు కూడా చాన్స్‌లర్స్ అవార్డులు అందించారు.
- 2023 చాన్స్‌లర్ అవార్డులు ఐదుగురు అధ్యాపకులను ఎంపిక చేశారు. అందులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్‌కుమార్ (స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్),అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీరాంగోపాల్ (స్కూల్ ఆఫ్ ఫిజిక్స్), ప్రొఫెసర్ డాక్టర్ స్వాతిఘోష్‌ఆచార్య (స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళిబానోవత్ (స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ), అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ పి మురుగన్(స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్) ఉన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

మియాపూర్ : గంజాయి క్రయవిక్రయాలు చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... వెస్ట్ మహారాష్ట్రకు చెందిన నిషాద్ మహ్మద్ సయ్యద్(31), బండ్లగూడకు చెందిన షేక్ మహ్మద్ ఉమర్(23), గోల్కొండ మోతిమహల్‌కు చెందిన షేక్ షోయబ్ (25), గచ్చిబౌలి కొండాపూర్‌కు చెందిన తులసీ అభిలాష్(46) నలుగురు కలిసి మియాపూర్ ఆల్విన్ క్రాస్ రోడ్డు నుండి చందానగర్ వైపు కారులో వెళ్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మియాపూర్ పోలీసులు,ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం తనిఖీ చేయగా గంజాయి దొరికింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా ముంబాయిలో ఉంటున్న నైజీరియన్ సామ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి స్థానికంగా అమ్ముతున్నట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న 150 గ్రాముల గంజాయి, రూ.50వేల నగదు, అదేవిధంగా కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

క్లుప్తంగా

లగ్జరీ డిజైన్ ఫెస్టివల్ ప్రారంభం



లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న లగ్జరీ డిజైన్ ఫెస్టివల్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇంటీరియర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్‌లు, డిజైనర్లు, ఆర్కిటెక్‌లు, ప్రాపర్టీ యజమానులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పింకి రెడ్డి, క్రెడాయి, జాతీయ సెక్రటరీ జి.రాంరెడ్డి, ఆర్కిటెక్ పాన్నిఆస్కార్, అలేఖ్య హోమ్స్ శ్రీనాథ కర్ర పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలు



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. నరకాసుర వధను విద్యార్థుల కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, డైరెక్టర్లు భవాని, భార్గవి, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, సుబ్బలక్ష్మీ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, నాయకులు

మాదాపూర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులతో శుక్రవారం అయ్యప్ప సొసైటీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. 9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

మియాపూర్: దీప్తీశ్రీనగర్ కాలనీలో నియోజకవర్గ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వడ్డెరుల సంఘం సభ్యులు పల్లపు యాదయ్య, తిరుపతి, మల్లేష్, జెరిపేటి ఈశ్వర్, రామకృష్ణలు హాజరై శేరిలింగంపల్లి నియోజకవర్గ వడ్డెరుల సంఘం జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ కమిటీ చైర్మన్‌గా పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్‌గా ఎం.మల్లేష్, జెరిపాటి ఈశ్వర్ ,కన్వీనర్‌గా తిరుపతి,సలహాదారులుగా రామకృష్ణ, యాదయ్య, కో కన్వీనర్లుగా రవికుమార్, మంజుల చందు, తిరుపతి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తనిష్క్ కాకతీయ ఆభరణాల ప్రదర్శన

మాదాపూర్: రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి ప్రేరణతో డిజైన్‌లను రూపొందించినట్టు టైటాన్ కంపెనీ లిమిటెడ్ జువెలరీ డివిజన్ సీఈఓ అజయ్ చావ్లా పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో శుక్రవారం తనిష్క్ కాకతీయ పేరిట ఆభరణాలను ఆవిష్కరించారు. ఇందులో కీర్తిముఖ, వేయి స్తంభాల గుడి, గంట, గజ తదితర డిజైన్స్‌ను ఆవిష్కరించారు. పలువురు మోడల్స్ 10 రకాల డిజైన్‌లను ధరించి ర్యాంప్‌పై క్యాట్‌వాక్ చేశారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు

- డబ్బు, వస్తువులు పంపిణీ చేస్తే ఏడాది జైలు.. తీసుకున్నా నేరమే
- తనిఖీల కోసం 12 ప్రత్యేక బృందాలు
- పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి



గచ్చిబౌలి: రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైందని రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తాజాగా ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం ఓటర్ల సంఖ్య 6,98,133, పురుష ఓటర్లు 3,70,301, మహిళ ఓటర్లు 3,27,636, ఇతరులు 142 మంది ఓటర్లు ఉన్నారని 'సాక్షి' ఇంటర్వ్యూలో వెల్లడించారు. 197 లోకేషన్లలో 622 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా జరిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డబ్బులు, వస్తువులను పంపిణీ చేసిన వారిపై, తీసుకున్న వారిపై కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నవంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 30న ఓటింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

ప్రశ్న: కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన క్రమంలో ఏర్పాట్లు ఎలా సాగుతున్నాయి?

ఆర్‌ఓ: రాష్ట్రంలోనే ఎక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా శేరిలింగంపల్లి గుర్తింపు పొందింది.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ప్రవర్తనా నియమావళి)ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం.ఎన్నికల ప్రక్రియపై 150 మంది సిబ్బంది పని చేస్తున్నారు.

ప్ర:ఎన్ని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు?

జ. 12 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. 6 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, 6 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశాం. ప్రతి టీమ్‌లో ఒక మెజిస్ట్రేట్, ముగ్గురు పోలీసు సిబ్బంది, ఒక వీడియో గ్రాఫర్ ఉంటారు. ప్రత్యేక బృందాలను జీపీఎస్‌తో అనుసంధానం చేస్తాం. రోజు ఒకే ప్రాంతంలో కాకుండా అవసరమైన చోట విధులు నిర్వహిస్తారు.

ప్ర: ప్రత్యేక బృందాల పని ?

జ: స్పెషల్ టీమ్స్ 24 గంటలు పని చేస్తాయి. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తరలించే నగదు, వస్తువులు, మద్యంపై నిఘా ఉంచుతాయి. బాధ్యులైన వారిపై సంబంధిత పీఎస్‌లలో కేసు నమోదు చేస్తారు.

ప్ర: నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జ: నగదు, వస్తువులు, మద్యం పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే ఐపీసీ171(బి) ప్రకారం సంవత్సరం జైలు, జరిమానా విధిస్తారు. ఓటర్లను బెదిరించిన వారిపై 171(సి) ప్రకారం సంవత్సరం జైలు, జరిమానా ఉంటుంది. డబ్బులు, వస్తువులు తీసుకున్న వారు శిక్షార్హులే.

ప్ర: రాజకీయ పార్టీలపై ఎలాంటి నిఘా ఉంటుంది?

జ: రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిరంతర నిఘా ఉంటుంది. సభలు, సమావేశాలలో పెట్టే ఖర్చును ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తుంది.

ప్ర : సభలు, సమావేశాలకు అనుమతి తీసుకోవాలా..?

జ: ఆయా రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్ల కోసం రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. 24 గంటల ముందే సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకుంటే అనుమతిస్తారు. అనుమతి లేకుండా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా చర్యలు తప్పవు.

ప్ర : ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారా?

జ: ఎన్నికల నిబంధనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నాం. డబ్బు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఓటర్లు ప్రలోభాలకు తలొగ్గవద్దని కరపత్రాలు పంపిణీ చేయనున్నాం. అంతే కాకుండా పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా అవగాహన కల్పిస్తాం. పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలి.

మోడీ అడుగుజాడల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం

జంగ్ తెలంగాణ 2023

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్



శ్రీరామ్‌నగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్ఫూర్తితో, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవికుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గడపగడపకూ బీజేపీ రవన్న ప్రజాయాత్ర కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ బీ బ్లాక్‌లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ప్రజల ఆశీస్సులతో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు .కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లేష్, అనిల్‌కుమార్‌యాదవ్, చంద్రశేఖర్‌యాదవ్, రమేష్, శ్రీశైలం, అనంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మయ్య, ఆంజనేయులు, రాజు, శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ భవనాలను జోనల్ కమిషనర్, రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డితో కలిసి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల, లక్ష్మీవిహార్ ఫేజ్-1 కాలనీ, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడల్లో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌ల భవనాల్లో వసతులను పరిశీలించారు. తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డికి సూచించారు.

కొత్త ఓటర్లు లక్ష..

పటాన్‌చెరులో భారీగా పెరిగిన ఓటర్లు

పటాన్‌చెరు: పటాన్‌చెరులో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తర్వాత లక్ష కొత్త ఓటర్లు తేలారు. 2018 సాధారణ ఎన్నికలకు ఉన్న ఓటర్ల కంటే లక్షకు పైగా కొత్త ఓటర్లు వచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ తర్వాత పటాన్‌చెరు పరిధిలో మొత్తం 3,82,417 ఓటర్లు ఉన్నారు. హైటెక్ సిటీకి సమీపంలో ఉండటం, ఔటర్ రింగ్‌రోడ్డు సౌకర్యం కారణంగా పటాన్‌చెరు ప్రాంతంలో వందల సంఖ్యలో కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. గ్రామీణ వాతావరణం కనిపించడం లేదు. ఏ గ్రామానికి వెళ్ళినా గేటెడ్ కమ్యూనిటీలు కనిపిస్తాయి. ఎప్పటి నుంచో పారిశ్రామిక అభివృద్ధి జరగడంతో పాటు, తాజాగా 450 ఎకరాల విస్తీర్ణంలో సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్క్ కూడా ఏర్పడింది.రెండు వైద్య కళాశాలలు, పేరుగాంచిన విద్యా సంస్థలు ఈ ప్రాంతంలో నెలకొన్నాయి. రియల్ ఎస్టేట్ రంగం పెరిగింది. జార్ఖండ్, బిహార్, ఒరిస్సా రాష్ట్రాల వలస కూలీలు ఈ ప్రాంతాల్లో వచ్చి స్థిరపడ్డారు.

ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు 3,82,417
పురుషులు..1,97,120
స్త్రీలు..1,85,221
ఇతరులు...76
యువకులు...10,694

అద్దెలు తక్కువ

శేరిలింగంపల్లి, చందానగర్‌తో పోల్చితే పటాన్‌చెరు నియోజక వర్గం పరిధిలో ఇళ్ళ అద్దెలు తక్కువగా ఉన్నాయి. బీరంగూడలోని కొన్ని కాలనీల నుంచి హైదరాబాద్‌లోని పలు పెద్ద ఆసుపత్రుల్లో పని చేసేందుకు వెళ్తున్నారు.ఈ ప్రాంతంలో రియల్ రంగం అనూహ్యంగా పెరిగింది. పలువురు ఇక్కడ ఇళ్లు కొనుగోలు చేశారు. అలాగే ఇంద్రేశం పరిసర ప్రాంతాలలో కూడ ఇళ్ల అద్దెలు తక్కువగా ఉన్నాయి. చందానగర్‌లో అపార్ట్‌మెంట్స్ అద్దెలతో పోల్చితే ఈ ప్రాంతంలో ఇండిపెండెంట్ హౌస్ రెంట్ తక్కువ.

వృద్ధులు 0.73 శాతం

18ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు 10,694 మంది ఉన్నారు. పటాన్‌చెరు పరిధిలో మొత్తం 3,82,417 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 51.55 శాతం ఉన్నారు.మహిళ ఓటర్లు 48.43 శాతం మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్‌లు 0.73శాతం ఉన్నారు .80 ఏళ్లకు పైగా ఉన్నవారు 2,782 మంది ఉన్నారు. 20-29 వయస్సు ఉన్న ఓటర్లు 20 శాతం మంది ఉన్నారు. 30 నుంచి 39 వయస్సు గల ఓటర్లు 30 శాతం మంది ఉన్నారు. దాదాపు సగం కంటే ఎక్కువ ఓటర్లు యువకులే. పటాన్‌చెరులో 2018లో.. 2,73,254 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు 1,09,163 మంది కొత్తగా ఓటర్ జాబితాలో చేరారు.

నూతన ఆవిష్కరణలు ఎంతో కీలకం

కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచారశాఖ అదనపు డైరెక్టర్, సైంటిస్ట్ డా.సంతోష్ కె పాండే



సమావేశంలో సైంటిస్ట్ డా. సంతోష్ కె పాండే, వీసీ ఐనుల్ హసన్ తదితరులు

రాయదుర్గం: నూతన ఆవిష్కరణలు కీలకమని, మానవ మెదడుకు పరిమితి లేదని కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచారశాఖ అదనపు డైరెక్టర్, సైంటిస్ట్ డాక్టర్ సంతోష్ కె పాండే పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని మనూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ నిర్వహించిన 'ఈ-గవర్నెన్స్ స్టాండర్డ్స్ అండ్ గైడ్‌లైన్స్'పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రచురణలు, పేటెంట్ల కోసం తప్పనిసరిగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా విద్యార్థులు, ఫ్యాకల్టీని ప్రోత్సహించాలని సూచించారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్స్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. వీసీ ఐనుల్ హసన్ మాట్లాడుతూ సీఎస్ అండ్ ఐటీ విభాగం అభివృద్ధికి కేంద్రం నుంచి మద్దతు ఇవ్వాలని కోరారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన



మాదాపూర్: చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని శిల్పారామం ప్రత్యేక అధికారి జి.కిషన్‌రావు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆలిండియా శారీమేళ, బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆయన అధికారులతో కలసి ప్రారంభించారు. పోచంపల్లి, మంగళగిరి, గద్వాల్, గొల్లభామ, మైసూర్ సిల్క్, ధర్మవరం, కలంకారి, కాశ్మీరి సిల్క్, పెయింటింగ్ చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా వర్ష ఆర్ట్స్ అకాడమీ గురువు స్మితామాధవ్ , భార్గవి శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన సందర్శకులను అలరించింది .కళాకారులు ఆద్య, అద్వైత, అక్షిత, మీనాక్షి, పూర్వి, రిషిత, శ్రీలాస్య, శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక, ఆతిథ్యరంగంలో అవకాశాలు మెండు

'నిథమ్' డైరెక్టర్ డా.చిన్నంరెడ్డి



రాయదుర్గం: పర్యాటక, ఆతిథ్య రంగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని 'నిథమ్' డైరెక్టర్ డాక్టర్ ఎస్ చిన్నంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) ప్రాంగణంలో 'నేచర్ పాజిటివ్ టూరిజమ్-ఏ జర్నీ టు ఎక్స్‌పీరియన్స్ ది 5 ఎలిమెంట్స్ ఆఫ్ నేచర్ యాన్ ఇనీషియేటివ్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక, ఆతిథ్యరంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. పోర్ట్ బ్లెయిర్ అండమాన్‌లోని సాగర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమాచారి మాట్లాడుతూ పర్యాటక రంగంలో వస్తున్న మార్పులు, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారిని ఘనంగా సత్కరించారు. నిథమ్ ఎంబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ నీరజ్‌గోయల్, ఇతర ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి దసరా ఉత్సవాలు, దాండియా నైట్స్

- గచ్చిబౌలిలోని ఫ్లిప్‌సైడ్ అడ్వెంచర్ పార్కులో పదిరోజుల హంగామా



పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు

రాయదుర్గం: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 24వ తేదీ వరకు దసరా ఉత్సవాలు, దాండియా నైట్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గచ్చిబౌలిలోని ఫ్లిప్‌సైడ్ అడ్వెంచర్ పార్కులో పది రోజుల హంగామా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు గచ్చిబౌలిలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక మెడల్స్ ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్కు, ఏ1 కాస్టింగ్ హౌజ్‌తో కలిసి సెలబ్రిటీ దాండియా నైట్స్-7వ సీజన్ కార్యక్రమాన్ని ప్రకటించారు. దసరా పండుగ విశిష్టతపై పదిరోజుల వేడుకలు, డీజే సంగీతం, నృత్యాలు, విభిన్న రుచుల ఆహారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సినీనటి సెజల్ మాండవియా, హైదరాబాద్ మెడల్స్ వ్యవస్థాపకుడు వంశీ పల్లె, నటి నవీన, ఏ1 కాస్టింగ్ హౌజ్ వ్యవస్థాపకుడు మధు, డీజే బ్లాక్ డీజే డైంటీ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని వావిలాల గ్రామ ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో పద్మశాలీ సంఘం సభ్యులు భారీగా బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగు ప్రాధాన్యతను కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'మనూ'లో స్టాఫ్ టోర్నీ-2023

రాయదుర్గం: మనూ విశ్వవిద్యాలయంలో శుక్రవారం 'స్టాఫ్ టోర్న మెంట్-2023 సందడిగా ప్రారంభమైంది. పోటీలను వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు క్రీడోత్సవాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. నవంబర్ 1 వరకు సాగే ఈ టోర్నమెంట్‌లో పెద్ద సంఖ్యలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పోటీ పడుతున్నారు. కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్, కెనరా బ్యాంక్ డీజీఎం సునీల్ కుమార్, యూనివర్శిటీ గేమ్స్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రొ.మహ్మద్ అబ్దుల్ అజీమ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ మహ్మద్ యూసుఫ్‌ఖాన్, డిప్యూటీ డైరెక్టర్ డీపీఈ డాక్టర్ ఏ కలీముల్లా, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరికి టికెట్ వచ్చినా గెలిపించాలి

- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశావహులతో పెద్దమ్మ గుడిలో ప్రమాణం



బంజారాహిల్స్: శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు వినూత్నంగా పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహులతో దేవాలయంలో ప్రమాణం చేయించారు. ఎవరికైనా బీజేపీ టికెట్ రాని పక్షంలో పార్టీ మారకుండా, పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయకుండా ఉంటామని వారంతా శుక్రవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ప్రమాణం చేశారు. తాము పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. టికెట్ వచ్చిన అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. ప్రమాణం చేసిన వారిలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు డాక్టర్ కొరదల నరేష్, గజ్జల యోగానంద్, రవికుమార్ యాదవ్, ముప్ప సత్యనారాయణ, ప్రభాకర్ యాదవ్, రవీందర్రావు, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు తదితరులు ఉన్నారు.

నకిలీ విదేశీ మద్యం పట్టివేత

- 5 లక్షలు విలువ చేసే 52 విదేశీ మద్యం బాటిళ్ళు, 55 ఖాళీ సీసాలు స్వాధీనం
- ముగ్గురు అరెస్ట్, రిమాండ్



నిందితులతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తదితరులు

హఫీజ్‌పేట్ : విదేశీ మద్యం పేరిట కల్తీ సరుకును విక్రయిస్తున్న ముగ్గురిని ఎక్సైజ్ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.సత్యనారాయణ తెలిపిన ప్రకారం..ఒరిస్సాకు చెందిన సంజయ్ సాహూ (33), మలయ పాత్రో (31), సంగ్రాం భరల్ (34) ఐదు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి యూసుఫ్‌గూడలో నివాసముంటున్నారు. ఈవెంట్‌లలో బార్ అటెండర్‌లుగా పని చేస్తూ అక్కడ తాగి పడేసిన విదేశీ మద్యం ఖాళీ సీసాలు తీసుకువెళ్ళి తక్కువ ధరకు దొరికే మద్యంను నింపి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్ వద్ద అక్రమంగా నకిలీ విదేశీ మద్యం అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అతనిని విచారించగా మరిన్ని బాటిళ్ళు తన ఇంట్లో ఉన్నాయని తెలిపాడన్నారు. ఇంటికి వెళ్ళి తనిఖీలు చేయగా 20 బ్రాండ్‌లకు చెందిన 52 మద్యం బాటిళ్ళతో పాటు, మరో 55 వివిధ రకాల విదేశీ మద్యం బ్రాండ్‌లకు చెందిన ఖాళీ బాటిళ్లతో పాటు కవర్లు, లేబుళ్ళను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. వైన్‌షాపుల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, శేరిలింగంపల్లి మండల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, డీటీఎఫ్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా హెచ్‌సీయూ స్నాతకోత్సవం

- 1,745 మందికి పట్టాలు
- 166 మందికి గోల్డ్ మెడల్స్.. ఐదుగురు ఫ్యాకల్టీ ప్రతినిధులకు చాన్స్‌లర్స్ అవార్డుల ప్రదానం



సర్టిఫికెట్ అందజేస్తున్న గవర్నర్ తమిళిసై, పక్కన వీసీ ప్రొఫెసర్ బీజేరావు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం అట్టహాసంగా సాగింది. గచ్చిబౌలి శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన స్నాతకోత్సవంలో యూనివర్సిటీ చాన్స్‌లర్ జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు సమక్షంలో యూజీసీ చైర్మన్, విద్యావేత్త జగదీష్‌కుమార్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసైసౌందర్‌రాజన్ చేతులమీదుగా విద్యార్థులకు పలు రకాల పతకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు, చాన్స్‌లర్, వైస్‌చాన్స్‌లర్, ముఖ్యఅతిథి అంతా ఖాదీ, చేనేత సాంప్రదాయ దుస్తులు ధరించారు.

- స్నాతకోత్సవంలో మొత్తం 1,745 మందికి డిగ్రీలను ప్రదానం చేశారు.
- 295 మందికి పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు.
- 166 మంది విద్యార్థులకు వివిధ రకాల గోల్డ్ మెడల్స్ ముఖ్యఅతిథి యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్, గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, చాన్స్‌లర్ ఎల్ నర్సింహ్మారెడ్డి, వీసీ ప్రొఫెసర్ బీజేరావు చేతుల మీదుగా ప్రదానం చేశారు.

చాన్స్‌లర్ అవార్డు గ్రహీతలు వీరే.....

- హెచ్‌సీయూలో పరిశోధనలు, బోధనలో ప్రత్యేక ప్రతిభ చాటిన యువఅధ్యాపకులకు కూడా చాన్స్‌లర్స్ అవార్డులు అందించారు.
- 2023 చాన్స్‌లర్ అవార్డులు ఐదుగురు అధ్యాపకులను ఎంపిక చేశారు. అందులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్‌కుమార్ (స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్),అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీరాంగోపాల్ (స్కూల్ ఆఫ్ ఫిజిక్స్), ప్రొఫెసర్ డాక్టర్ స్వాతిఘోష్ఆచార్య (స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళిబానోవత్ (స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ), అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ పి మురుగన్(స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్) ఉన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

మియాపూర్ : గంజాయి క్రయవిక్రయాలు చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... వెస్ట్ మహారాష్ట్రకు చెందిన నిషాద్ మహ్మద్ సయ్యద్(31), బండ్లగూడకు చెందిన షేక్ మహ్మద్ ఉమర్(23), గోల్కొండ మోతిమహల్‌కు చెందిన షేక్ షోయబ్ (25), గచ్చిబౌలి కొండాపూర్‌కు చెందిన తులసీ అభిలాష్(46) నలుగురు కలిసి మియాపూర్ ఆల్విన్ క్రాస్ రోడ్డు నుండి చందానగర్ వైపు కారులో వెళ్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మియాపూర్ పోలీసులు,ఎస్‌ఓటీ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం తనిఖీ చేయగా గంజాయి దొరికింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా ముంబాయిలో ఉంటున్న నైజీరియన్ సామ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి స్థానికంగా అమ్ముతున్నట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న 150 గ్రాముల గంజాయి, రూ.50వేల నగదు, అదేవిధంగా కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.